సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విస్తృతంగా నడుస్తున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449

హంస కలం వార్త

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :73 ,చీఫ్ ఎడిటర్ : వల్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, మంగళవారం 31 - 03 - 2026

## అమెరికాతో చర్చలకు సిద్ధం.. కానీ 5 షరతులు



- అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి
- అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది..

అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో మిగతా 2లో

## సౌదీ యువరాజు నన్ను ప్రసన్నం చేసుకుంటున్నారు.



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ తనను ప్రసన్నం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో సౌదీ అరేబియా మిగతా 2లో

### సోషల్ మీడియా అసత్య వార్తలతో

## దేశం ఇబ్బంది పడింది!

యువతే దేశానికి అసలైన ఆస్తి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు

రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఉందని వస్తున్న వదంతులను నమ్మొద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు

సోషల్ మీడియాలో వస్తున్న అసత్య వార్తలతో అనేక రకాలు ఇబ్బందులు వస్తున్నాయని, దీంతో ఒక్క కుటుంబమో, ఒక వ్యక్తి ఇబ్బంది పడడం లేదని, యావత్ దేశం ఇబ్బంది పడేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు



గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఉందని వస్తున్న వదంతులను నమ్మొద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య వార్తలతో అనేక రకాలు ఇబ్బందులు వస్తున్నాయని, దీంతో ఒక్క కుటుంబమో, మిగతా 2లో

### కాళేశ్వరం పాపం కేసీఆర్‌దే..

## మరి చర్యలేవి?

**కేటీఆర్, హరీశ్ రావు మధ్య గొడవ!**

**హరీశ్ తమ్ముడి విషయంలో నో చెప్పడంతో కక్ష**

**అధికారులకు ఆదేశాలిచ్చింది ఆయనే కదా..**

- కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తేలినప్పటికీ, ఆయనపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
- ఆదివారం అసెంబ్లీలో కాళేశ్వరంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ప్రాజెక్టు రీ-డిజైనింగ్ పేరుతో జరిగిన లక్షల కోట్ల దోపిడీకి సూత్రధారి ఎవరో నివేదిక స్పష్టం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.
- కేసును సీబీఐకి అప్పగించి నెలలు గడుస్తున్నా సరే ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.
- ప్రాజెక్టు రీ-డిజైనింగ్ నుంచి బ్యారేజీల నిర్మాణం వరకు ప్రతి చిన్న నిర్ణయం కూడా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా తీసుకున్నవేనని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.



కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తేలినప్పటికీ, ఆయనపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం అసెంబ్లీలో కాళేశ్వరంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టు రీ-డిజైనింగ్ పేరుతో జరిగిన లక్షల కోట్ల దోపిడీకి సూత్రధారి ఎవరో నివేదిక స్పష్టం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కేసును సీబీఐకి అప్పగించి మిగతా 2లో

## రైల్వే లైన్ పేరుతో ఇండ్లు కూల్చితే ఊరుకోం



- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక
- రైల్వే డబుల్ లైన్ నిర్మాణం పేరుతో దక్షిణ మధ్య రైల్వే పేదల ఇండ్లకు ఎసరు పెడుతున్నదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు.
- ఎన్నో ఏండ్ల నుంచి రైల్వే లైన్ చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలకు రైల్వే శాఖ చేపడుతున్న విస్తరణ పనులు జీవన్మరణ సమస్యగా మారినట్టు ఆవేదన వ్యక్తం చేశారు.

రైల్వే డబుల్ లైన్ నిర్మాణం పేరుతో దక్షిణ మధ్య రైల్వే పేదల ఇండ్లకు ఎసరు పెడుతున్నదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మిగతా 2లో

### ప్రతిపక్షానికో న్యాయం..

## మంత్రులకో న్యాయమా?

**అనుమతుల్లేకుండా 'రాఘవ' మైనింగ్: హరీశ్‌రావు**

- పొంగులేటి పేరు ప్రస్తావనపై మంత్రుల అభ్యంతరం..
- దాడుల్లో దొరికినా ప్రభుత్వ చర్యలేవీ?
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనుమతుల్లేకుండానే హైదరాబాద్‌లో మైనింగ్ చేస్తోందని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనుమతుల్లేకుండానే హైదరాబాద్‌లో మైనింగ్ చేస్తోందని మిగతా 2లో

## "నేను తరచూ చెబుతుంటాను -ఎవరు ఆడతారో వారే అభివృద్ధి చెందుతారు

**జమ్మూ కాశ్మీర్ క్రీడా స్ఫూర్తి**

- మహిళా క్రీడాకారిణుల ముందంజ
- రంజీ ట్రోఫీలో జమ్మూ కాశ్మీర్ చారిత్రక విజయం
- మన్ కీ బాత్ 132 వ ఎపిసోడ్: క్రీడా విప్లవం నుంచి ప్రపంచ సంక్షోభం వరకు.. ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు!
- నరేంద్ర మోడీ భారత ప్రధానిగా భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి నెల చివరి ఆదివారం మన్ కీ బాత్ ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్న విషయం తెలిసిందే.



నరేంద్ర మోడీ భారత ప్రధానిగా భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి నెల చివరి ఆదివారం మన్ కీ బాత్ ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్న విషయం తెలిసిందే.రేడియో ద్వారా వచ్చే ఈ సందేశం కోసం దేశవ్యాప్తంగా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. మిగతా 2లో

## నా సొంత భూమిని కేటీఆర్ వదల్లేదు



- తెలంగాణ రాజకీయంలో మైనింగ్ మంటలు రేగాయి. అసెంబ్లీ వేదికగా మైనింగ్, ఇసుక అక్రమ రావాణాపై అధికార, విపక్షాల మధ్య రచ్చ పీక్స్ కు చేరింది.
- ఈ క్రమంలో ఆదివారం శాసనసభలో ఇరు పక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగగా కేటీఆర్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

తెలంగాణ రాజకీయంలో మైనింగ్ మంటలు రేగాయి. అసెంబ్లీ వేదికగా మైనింగ్, మిగతా 2లో

## బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారు



- బీఆర్‌ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు.
- నాయకులను బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారని అన్నారు.
- పదేళ్ల హౌస్ కమిటీలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అని ప్రశ్నించారు. మిగతా 2లో

### 'శివతాండవం చేస్తాను'

## అనడం అహంకారమే

**మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి**

**దేవుడి పేరుతో ప్రజలకు మోసం: కేటీఆర్**

**ప్రతిపక్ష నాయకులను బెదిరించే ధోరణి**

- మూసీ పునరుజ్జీవంతో రూ.లక్షన్నర కోట్ల అవినీతి
- ఏప్రిల్ మొదటి వారంలో రౌండ్ టేబుల్ సమావేశం
- మూసీనది పునరుజ్జీవం పేరిట సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర కోట్ల రూపాయల అవినీతికి తెరులేపుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
- గాంధీ కుటుంబ సభ్యులు కూడా ఈ అవినీతుని వ్యతిరేకి స్తున్నా, దేవుడి పేరును ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నారని, 'శివతాండవం చేస్తాను'అని అహంకారంగా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి నిదర్శ నమని హెచ్చరించారు.
- బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్లతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినా, ప్రస్తుత ప్రభుత్వం అనవసరంగా అంచనాలు పెంచి అవినీతికి మార్గం సుగుమం చేస్తోందని ఆరోపించారు.

మూసీనది పునరుజ్జీవం పేరిట సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర కోట్ల రూపాయల అవినీతికి తెర లేపు తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గాంధీ కుటుంబ సభ్యులు కూడా ఈ అవినీతుని వ్యతిరేకి స్తున్నా, దేవుడి పేరును ఉపయోగించి మిగతా 2లో



## కరీంనగర్ సీపీ అక్రమ వసూళ్లు



- హోంగార్డుల పోస్టింగ్‌ల్లో అక్రమాలు: పాడి కౌశిక్‌రెడ్డి
- కరీంనగర్ సీపీ గౌస్ ఆలం హోం గార్డు పోస్టింగ్‌ల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు.
- 337 మంది హోంగార్డులను కరీంనగర్ నుంచి సిరిసిల్ల, జగిత్యాలకు బదిలీ చేశారని, ఇందు లో 186 మందికి పోస్టింగ్ ఇచ్చేందుకు రూ.1.86కోట్ల సీపీ వసూలు చేశారని ఆరోపించారు.

కరీంనగర్ సీపీ గౌస్ ఆలం హోం గార్డు పోస్టింగ్‌ల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో పోలీసు సంక్షేమంపై చర్చ మిగతా 2లో

## గుమ్మడి గొండలో పౌర హక్కుల దినోత్సవం



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గుమ్మడికొండ దళిత కాలనీలో సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ వసతి వార్డెన్ రామ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ హక్కుల గురించి తెలుసుకొని అవసరం ఎంతైనా ఉందని ప్రతి పౌరునికి గల విధులు విధి నిర్వహణలో ఎదుర్కొన్న సమస్యలపై ప్రభుత్వం మనకు కల్పించిన హక్కులను ఏ విధంగా ఉపయోగించుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ గ్రామపంచాయతీ కార్యదర్శి లాలం శేషు విఆర్ఓ సత్తిబాబు సుర్ల అచ్చినాయుడు దళిత కాలనీ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్తమ మార్గదర్శి అవార్డు అందుకున్న నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం పి4 జీరో పావర్టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావుకు ఉత్తమ మార్గదర్శి పురస్కారం ప్రదానం అందజేశారు. ఈ అవార్డును నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర చేతుల మీదగా అందజేశారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించబడిన పి4 (పబ్లిక్ ప్రైవేటు పీపుల్ పార్ట్నర్ షిప్) మోడల్లో భాగంగా ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలమైన వ్యక్తులు, వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శకులుగా మారి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారు వెంకట కృష్ణారావు. కృష్ణారావు నర్సీపట్నం నియోజకవర్గంలో పలు గ్రామాలలో పేద కుటుంబాలను దత్తత తీసుకుని, వారికి ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య సేవలను అందిస్తూ సమాజంలో ఒక ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలు పి4 కార్యక్రమానికి విశేష ప్రోత్సాహాన్ని అందించాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వెంకటకృష్ణారావు సేవలను అభినందిస్తూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ అవార్డు ఆయన చేసిన సామాజిక సేవలకు ఒక గుర్తింపుగా మాత్రమే కాకుండా మరింత సేవ చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం తహశీల్దార్ ఎల్.రామారావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పీటీసీ సుకల రవణమ్మ, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణితో ప్రతీ పేదవాడి ఆకలి తీరింది

### - మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** గత ఏడాది ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వి.శ్రీనివాస్ అనే వికలాంగుని కుటుంబం వారి ఇంటికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, సన్న బియ్యంతో భోజనం వండి వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం బువ్వతో సి.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. గత ఏడాది నుండి రేషన్ దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణి రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటికి పిలిచి సన్నబియ్యంతో అన్నం వండి అందించిన శ్రీనివాస్ మాధవి దంపతులను వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జ.న.భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన

### - ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్


### - వేసవి కాలంలో పనిగంటలు తగ్గించాలి



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలోని గ్రామపంచాయతీ వర్కర్లు 1200 మంది పైచిలుకు కార్మికులు ఉన్నారని వారు తెలిపారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులు వేసవికాలంలో ఎదుర్కొంటున్న సమస్యలు కలెక్టర్ దృష్టికి వారు తీసుకెళ్లారు. సమస్యలు గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు (వేసవి కాలం )ఎండ ఎక్కువగా ఉండడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారు కావున కార్మికుల సమస్యలపై స్పందించి కార్మికులకు పని గంటలు తగ్గించి ఉదయం 5 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేయడానికి అనుమతి ఇవ్వగలరని కోరారు. కొత్తగా వచ్చిన సర్పంచులు, దాదాపు15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను పనిలో నుండి తొలగిస్తామని రాజకీయ ప్రలోభాలకు గురి చేస్తున్నారు తెలిపారు. అదేవిధంగా సకాలంలో జీతాలు నేరుగా కార్మికుల అకౌంట్లలో జమ కావాల్సింది గా కలెక్టర్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య, శ్రీనివాసులు, దేవరాజ్ ఎజికేల్ తదితరులు పాల్గొన్నారు

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఎస్సై

### బాంబులు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** నాగర కర్నూల్ జిల్లా తిమ్మజిపేటలో రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఇసుక అక్రమ రవాణా కేసులో సీజ్ చేసిన ట్రాక్టర్, జేసీబీని ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రాప్ వేసి హరిప్రసాద్ రెడ్డిని పట్టుకున్న ఏసీబీ అధికారులు దీంతో అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ఎస్సై బాధితులు అవినీతి ఎస్సై డౌన్ డౌన్ అంటూ నినాదాలు చాలామందిని డబ్బులకు పీడించాడని, దారుణంగా కొట్టేవాడని బాధితుల ఆరోపణ సీసీ కెమెరాల పేరుతో ప్రతి గ్రామంలో డబ్బులు వసూలు చేశాడని.. భూతగాదాలు, సివిల్ విషయాల్లో తలదూర్చి డబ్బులు దండుకున్నాడని బాధితులు ఆరోపణ.

# ప్రపంచ శాంతి వర్ధిల్లాలి...!!

# ఐక్యరాజ్య సమితి వెంటనే జోక్యం చేసుకోవాలి...!!

### సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ డిమాండ్...!!

### యుద్ధం వద్దు..!! శాంతి ముద్దు..!!

### భారతదేశ సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన నరేంద్ర.మోడీ..!!

### విజయవాడలో ధర్నా చౌక్ వద్ద ధర్నా..!!

### వేలాదిగా తరలివచ్చిన జన సమూహం..!!

### సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రంగా చేస్తాం..!!






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** భారత దేశ సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన బి.జె.పి...మోడీ విధానాలను ఖండించండి..! అనే డిమాండ్ తో సి.పి.ఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో 30.03.2026 తేదీన రాష్ట్ర రాజధాని విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమానికి ఏ.ఐ.సి.సి.టు.యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఉదయ్ కిరణ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి భూగత.బంగారవ్ హాజరయ్యారు.అయనతో పాటు అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి హరినాథ్,ఐప్వ రాష్ట్ర కార్యదర్శి ఆర్.నాగమణి,అన్ని జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు వేదిక నాలంకరించారు.అనంతరం యుద్ధం వలన మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని అందరూ కలిసి కొన్ని నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.అనంతరం రాష్ట్ర కమిటీ నాయకులు అందరూ మాట్లాడడం జరిగింది.అనంతరం సభను ఉద్దేశించి రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుద్ధాలు వద్దని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికీ గ్యాస్ సిలిండర్ల ప్రభావం ప్రజలపై భారం పడిందని ఐదు రోజులకు ఇవ్వాల్సిన వంటగ్యాస్ సిలిండర్ 30 రోజులైనా ఇచ్చే పరిస్థితి లేదన్నారు.అమెరికా మరియు ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ దేశంపై దాడి చేసి,అక్కడ ఉండే ప్రజలను చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ శాంతి వర్ధిల్లాలని తక్షణమే ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని దీనికి భారతదేశం ప్రభుత్వం నరేంద్ర.మోడీ సోరువచూపాలని డిమాండ్ చేశారు.లేకపోతే సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నాయకులు టి.శీనన్న,శ్రీనివాసులు,బండి.విజయ్ కుమార్,మాధవ నాయుడు మహబూబ్ బాషా,నాగరాజు,అయ్యన్న,మహిళ నాయకురాలు మహిళా నాయకురాలు పి.మణికుమారి,అన్ని జిల్లాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణా తరగతుల





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ , శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రెండు రోజులుగా నిర్వహించిన 'పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ -- 2026' కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ , కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మన వ్యక్తిత్వ నిర్మాణం ద్వారానే జాతి నిర్మాణం, జాతీయత నిర్మాణం ,దేశ నిర్మాణం జరుగుతుందని నమ్మే ఏకైక పార్టీ బీజేపీ,నేర్చుకున్న ప్రతి అంశం మనకు మార్గనిర్దేశం. శిక్షణ తరగతులు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకం, నాయకులుగా ఎదగాలంటే సరైన శిక్షణ చాలా అవసరం, దేశంలో ఒక్క మన పార్టీలోనే ప్రతి కార్యకర్తకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇస్తారు.. భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో ,శిక్షణ తరగతులు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని, ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం ఆచరణలో పెట్టాల్సిన అవసరముందని, మన బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, దేశ చరిత్ర, నాయకత్వ లక్షణాలు, మరియు సమాజ సేవలో ఎలా ముందుకు సాగాలో తెలుసుకోవచ్చని, మంచి నాయకుడిగా కావాలంటే సరైన శిక్షణ కూడా అవసరమని, కార్యకర్తలకు , నాయకులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చేది దేశంలో ఒక్క మన బీజేపీ పార్టీనేనని కొనియాడుతూ, 14 కోట్ల సభ్యత్వాలు, 7,60,000 వేల బూత్ కమిటీలు, 17000 మండల కమిటీలు, 960 పైగా జిల్లా కమిటీలు, 33 రాష్ట్రాల అధ్యక్షుల నియామకం,కమిటీల నిర్మాణం పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ మన బీజేపీ మాత్రమేనని తెలియజేస్తూ, దీనికి కారణం కార్యకర్తలు మాత్రమేనని, కార్యకర్తలు ఆధారంగా ఇక్కడ పని జరుగుతుందని,నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజాభివృద్ధి కోసం కృషి చేసే నిబద్ధత గల కార్యకర్తలు బిజెపి సొంతమని కొనియాడారు, మన పార్టీ స్లోగన్ ఎప్పుడూ ఒక్కటేనని నేషన్ ఫస్ట్ , పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అని, అధికారంలోకి రావడం ఎంతో మంది సీనియర్ నాయకులు, కార్యకర్తల, ప్రజాభివృద్ధి కోరుకునే ప్రత్యాక్కరి కల అని, దాని కోసం మనమంత కలిసి ఇంకా గట్టిగా పని చేస్తే, తెలంగాణలో బిజెపి రావడం పక్కా అని, అందులో మన శేరిలింగంపల్లి కార్యకర్తల కృషి కూడా ఉండాలన్నారు, శిక్షణ తరగతులలో మనం క్రమశిక్షణగా నేర్చుకున్న ప్రతి అంశం మనకు మార్గదర్శకం అని, మన వ్యక్తిత్వ నిర్మాణం ద్వారానే జాతి నిర్మాణం, జాతీయత నిర్మాణం ,దేశ నిర్మాణం జరుగుతుందని, ఈ దేశం కోసం , ధర్మం కోసం సమాజ హితం కోసం మనమందరం కలిసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా ,నియోజకవర్గ,డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, కార్యకర్తలు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# డ్రగ్స్ పై కఠినంగా వ్యవహరిస్తాం

### ఏసిపి శ్రీనివాస్..

### కష్టపడి బాగా చదవాలి..

### సిఐ నరేష్ ...

### దేశ చరిత్రను యువత తెలుసుకోవాలి...

### సిఐటియు నేత కే రాజయ్య...



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఐటిఐ లో ఫ్రీ మెడికల్ క్యాంప్... బీరంగూడ కమాన్ దగ్గర గల ప్రభుత్వ ఐటిఐ లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సిఐటియు, ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సెమినారు, మెడి స్టార్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రామచంద్రపురం ఏసిపి శ్రీనివాస్ హాజరై ఆయన మాట్లాడారు, మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువతి, యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ఎంతటి వారైనా ఉపేక్షించమని, డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు చిన్న భిన్నం అవుతాయని, జీవితంలో బాగుపడరని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ పై సమాచారం ఏమన్నా ఉంటే పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ వల్ల మీ జీవితాల పాటు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా చిన్న భిన్నం అవుతాయని, ఎందుకు పనికిరాకుండా అవుతార ని ఏసిపి శ్రీనివాస్ అన్నారు, యువతీ యువకులు మీ కలలను సహకారం చేసుకోవాలని ,చేడు అలవాట్ల కు పడకూడదని ఆయన సూచించారు... అమీన్పూర్ సిఐ నరేష్ మాట్లాడుతూ యువతీ, యువకులు బాగా కష్టపడి జీవితంలో స్థిరపడాలని, మంచి ఉద్యోగాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి చదువుతనే భవిష్యత్తులో సుఖపడగలరని ఆయన అన్నారు. చదివే వయసులో ఇతర చెడు అలవాట్ల గురి కావద్దని ఆయన సూచించారు.. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ దేశ చరిత్రను అందరూ అధ్యయనం చేయాలని, తెలుసుకోవాలని ఆయన సూచించారు, గతంలో ఏమి జరిగిందో తెలిస్తేనే భవిష్యత్తులో ఏం చేయగలమో తెలుస్తుందని ఆయన సూచించారు, మన దేశం బ్రిటిష్ వాడు 100 సంవత్సరాలు పరిపాలించాడనీ, మన దేశ సంపదను కొల్లగొట్టాడని భగత్ సింగ్ లాంటి వీరులు పోరాడి ,ప్రాణ త్యాగం చేసి మన దేశానికి స్వతంత్రం సాధించి పెట్టారని, స్వతంత్ర ఫలితాలు అందరికీ దక్కలేదని, స్వతంత్ర ఫలితాలు అందరికి తగ్గేటట్లుగా, విద్య, వైద్యం అందరికీ అందరికీ ఉచితంగా అందాలనీ ,పోరాడాలని, పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన సూచించారు.. ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఉన్న ఐటీలకంటే ఇప్పుడున్న ప్రభుత్వము ఐటీలను అప్డేట్ చేస్తుందని ఏటీసీలను ఏర్పడి చేసిందని ఆయన అన్నారు అడ్వాన్స్ టెక్నాలజీనే విద్యార్థులు ఉపయోగించుకోవాలని బాగా కష్టపడి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, సిఐటియు నాయకులు పిల్లి శ్యాంసుందర్, మధు, డివైఎఫ్ఐ ఏరియా కన్వీనర్ హరినాథ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు లాలు, సాయికుమార్, అశ్విని, ఐటిఐ అధ్యాపకులు అశోకు, మెడి స్టార్ హాస్పిటల్ సిబ్బంది శశిధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక బలోపేతానికి.. పశుపోషణే కీలక ఆదాయ వనరు : ప్రత్తిపాటి


### గేదెలు అనారోగ్యానికి గురైతే పాల దిగుబడి తగ్గుతుంది

### పశుపోషణకు ప్రభుత్వం అందించే రాయితీలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలి

### మానుకొండవారిపాలెంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 30- మార్చ్ -26:** ప్రభుత్వం అందించే ఉచిత పశువైద్యసేవలు, పశుపోషణ రాయితీలు, ప్రోత్సాహకాల్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.చిలకలూరిపేట రూరల్ మండలం మానుకొండవారిపాలెంలో పశుసంవర్ధక మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించి, రైతుల్ని, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. పశువులకు గాలికుంటు, గొంతువాపు వ్యాధి టీకాలు, గొర్రెలకు నాచు, నీలినాలుక వ్యాధి టీకాలను పశుసంవర్ధక శాఖ యంత్రాంగం ఉచితంగా వేస్తోందన్నారు. నట్టల నివారణ మందులతో పాటు, పశువులను పరీక్షించి అవసరమైన అన్నిరకాల మందుల్ని ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. గేదెలు, ఆవులు అనారోగ్యానికి గురైతే పాల దిగుబడి తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం, స్వార్థ ప్రయోజనాలకోసం మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మరలా పంచాయతీలుగా పరిగణించబోతున్నామని ప్రత్తిపాటి చెప్పారు.



గ్రామస్తుల కోరిక మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కల్లి వీర రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ రాధాకృష్ణ, నాగేశ్వరరావు , దీప్తి, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ శైలి ఎప్పుడూ భిన్నంగానే ఉంటుంది. అయితే తాజాగా -దురంధర్ 2- చిత్రం చూసిన తర్వాత ఆయనలో కనిపిస్తున్న మార్పు టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా చూసిన తర్వాత ఒక దర్శకుడిగా తాను మళ్ళీ పుట్టాలని కోరుకుంటున్నట్లు వర్మ ప్రకటించడం ఆయనలోని పరివర్తనకు అద్దం పడుతోంది. పాత సినిమా సిద్ధాంతాలన్నీ 19 మార్చి 2026తో అంతమయ్యాయని.. వాటినే ఇంకా పట్టుకుంటే ఎవరైనా నాశనం అవ్వక తప్పదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? దురంధర్- ఫ్రాంఛైజీ ఇచ్చిన స్ఫూర్తితో వర్మ తన తదుపరి చిత్రం -సిండికేట్-ను ప్రకటించారు. ఈ సినిమాను తన -గురువు-గా భావిస్తున్న ఆదిత్య ధర్‌కు అంకితం ఇచ్చారు. చనిపోయిన తనలోని దర్శకుడిని ఆదిత్య ధర్ మళ్ళీ బతికించాడని వర్మ భావిస్తున్నారు. అందుకే ఆదిత్య ధర్ స్కూల్ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్‌ను ఫాలో అవ్వడం ద్వారానే అప్‌డేటెడ్‌గా ఉండగలమని ఆయన తోటి దర్శకులకు, రచయితలకు సూచించారు. అహాన్ని పక్కన పెట్టి ఈ కొత్త తరహా మేకింగ్‌పై పరిశోధన చేయాలని ఆయన కోరారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! వర్మ కొత్త సినిమా -సిండికేట్- కథాంశం కూడా చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. ఇది భారతదేశ ఉనికికే ముప్పు తెచ్చే ఒక అత్యంత శక్తివంతమైన , క్రూరమైన సంస్థ గురించి సాగే కథ. ఇందులో ఎలాంటి దెయ్యాలు లేదా అతీంద్రియ శక్తులు ఉండవు. కానీ మనుషుల మెదడులో ఉండే భయంకరమైన ఆలోచనలు, వారు చేసే ఘోరాలు చూస్తే ఇది ఒక హారర్ సినిమా చూసిన అనుభూతిని కలిగిస్తుందని వర్మ వివరించారు. -దురంధర్ 2- తర్వాత మొదలైన కొత్త సినిమా యుగానికి ఈ చిత్రం సరైన ఆరంభం అవుతుందని ఆయన నమ్ముతున్నారు.ాశ్రీంశీ =ఖుం - నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి ఇంతకాలం తన సినిమాలకు హాలీవుడ్ క్లాసిక్ చిత్రాలే బెంచ్‌మార్క్ అని వర్మ నిజాయితీగా అంగీకరించారు. -రంగీలా-కు ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్, -రాత్-కు ఎక్సార్సిస్ట్, -సత్య-, -సర్కార్- వంటి చిత్రాలకు గాడ్‌ఫాదర్ స్ఫూర్తి అని ఆయన వెల్లడించారు. కానీ ఇప్పుడు -దురంధర్ 2- చూశాక తన పాత సినిమాలన్నీ ఏమాత్రం పనికిరానివిగా అనిపిస్తున్నాయని వర్మ వ్యాఖ్యానించారు. ఈ చిత్రం మేకింగ్, క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్‌లో గాడ్‌ఫాదర్‌కే -గాడ్‌ఫాదర్- లాంటిదని ఆయన ఆకాశానికెత్తేశారు. పాపం ప్రతాప్ కాదు.. పాపం తిరువీర్ మొత్తానికి ఆదిత్య ధర్‌తో ఏర్పడిన ఆన్‌లైన్ స్నేహం వర్మను ఒక -మారిన మనిషి-గా మార్చేసింది. గతేడాది డిసెంబర్ నుంచి వీరిద్దరి మధ్య మొదలైన ఈ అనుబంధం ఇప్పుడు కొత్త తరహా సినిమాలకు బాటలు వేస్తోంది. ఇప్పటివరకు తాను నమ్మిన పాత సూత్రాలన్నింటినీ పక్కన పెట్టేసి, ఆధునిక మేకింగ్ శైలికి అనుగుణంగా తనను తాను మార్చుకోవాలని వర్మ తీసుకున్న నిర్ణయం ఆయనలోని కొత్త తపనను చాటిచెబుతోంది. ఈ క్రమంలో -సిండికేట్- సినిమాతో వర్మ మళ్ళీ తన పూర్వవైభవాన్ని అందుకుంటారో లేదో చూడాలి.



# నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి



ఏదైనా విషయాన్ని పాజిటివ్ గా చూడటం లేదా నెగెటివ్ గా చూడటం.. ఈ రెండిటి మధ్యా సన్నని లైన్ అడ్డు ఉంటుంది. పాజిటివిటీ ఉన్న చోట ప్రతిదీ సక్సెస్ గా మారుతుంది. అందుకే చాలా మంది నెగెటివిటీని దరి చేరనివ్వరు. ఈ జాబితాలో మెగాస్టార్ చిరంజీవి కూడా ఉన్నారు. మెగాస్టార్ తన జీవితానుభవాల నుండి నెగెటివిటీ పాజిటివిటీ గురించి అందించిన ఈ విలువైన సందేశం అందరినీ ఆకట్టుకుంటోంది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనుకునే ప్రతి ఒక్కరికీ సానుకూల దృక్పథం చాలా అవసరమని మెగాస్టార్ చిరంజీవి ఓ సందర్భంలో పేర్కొన్నారు. ముఖ్యంగా కెరీర్ ప్రారంభ దశలో ఉన్నప్పుడు మన చుట్టూ ఉండేవారు మనల్ని ప్రోత్సహించేలా ఉండాలే తప్ప నిరుత్సాహపరిచేలా ఉండకూడదని ఆయన సూచించారు. మద్రాసు - పాండి బజార్ లో తాను ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని ఉదాహరణగా చూపుతూ.. నెగటివ్ ఆలోచనలు ఉన్న వ్యక్తుల వల్ల మనలోని ఆత్మవిశ్వాసం ఏ విధంగా దెబ్బతింటుందో వివరించారు. పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ 1977లో సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న రోజుల్లో మద్రాసులోని పాండీ బజార్‌లో జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అక్కడ కొందరు వ్యక్తులు తన రూపాన్ని, ముక్కును చూసి --వీడు హీరో అయిపోతాడంట.. వీడి మొహం చూడు-- అని వెటకారంగా మాట్లాడటం తనను ఎంతో కలిచివేసిందని చెప్పారు. ఉత్సాహంగా వెళ్లిన తాను ఆ నెగటివ్ మాటల వల్ల తీవ్రమైన నిరాశకు లోనై ఎంతో డల్ అయిపోయి రూమ్ కి తిరిగి వచ్చానని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఎదిగే క్రమంలో చాలా సున్నితంగా మానసిక సంఘర్షణతో ఉంటామని.. అటువంటి సమయంలో ఎప్పుడూ పాజిటివ్ వాతావరణంలోనే ఉండాలని చిరంజీవి హితవు పలికారు. ఫ్రస్ట్రేషన్‌లో ఉండే నెగటివ్ వ్యక్తుల దగ్గరకు వెళ్తే మనలోని శక్తి సన్నగిల్లుతుందని ఆయన హెచ్చరించారు. అందుకే ఆ రోజు ఆ సంఘటన తర్వాత తాను మళ్ళీ ఎప్పుడూ పాండీ బజార్ వైపు వెళ్లలేదని.. తన చుట్టూ ఎప్పుడూ సానుకూలత ఉండేలా జాగ్రత్త పడ్డానని తెలిపారు. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? ఈ విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా ఆయన రెండు అద్భుతమైన ఉదాహరణలతో వివరించారు. ఇల్లు కట్టేటప్పుడు స్లాబ్ వేసిన వెంటనే వర్షం పడితే అది ఎలా నిరుపయోగం అవుతుందో.. అలాగే పాలు పెరుగుగా తోడుకుంటున్న సమయంలో ఒక్క చుక్క నిమ్మరసం పడితే ఎలా విరిగిపోతాయో చిరు లైవ్ ఎగ్జాంపుల్స్ చెప్పారు. కానీ స్లాబ్ ఆరిన తర్వాత నీరు పడినా, పాలు పెరుగుగా మారిన తర్వాత నిమ్మకాయ కలిపినా అవి మేలే చేస్తాయి. అంటే.. మనం ఇంకా నిలదొక్కుకుంటున్న సమయంలో వచ్చే విమర్శలు మన భవిష్యత్తును దెబ్బతీస్తాయని ఆయన విశ్లేషించారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! ప్రతికూల పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవడం వల్లే తనకు ఈ స్థాయి మానసిక స్థైర్యం వచ్చిందని చిరంజీవి స్పష్టం చేశారు. నెగటివిటీకి దూరంగా ఉంటూ.. కేవలం లక్ష్యం వైపు దృష్టి సారించడం ద్వారానే విజయం సాధ్యమవుతుందని చిరు సందేశాన్ని ఇచ్చారు. నిరంతరం మనల్ని మనం ప్రోత్సహించుకుంటూ.. సానుకూల మనుషుల మధ్య ఉంటేనే అనుకున్నది సాధించగలమని ఈ వీడియో ద్వారా అతడు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవిలో ఉండే పాజిటివిటీ ఆయన అభిమానులతో పాటు ప్రజలందరిలో పాజిటివ్ ఎనర్జీని నింపుతుంది. మెగాస్టార్ చిరంజీలో ఈ పాజిటివిటీని నింపినది ఆధ్యాత్మికత. అన్ని కష్ట సమయాల్లోను తనను ఆంజనేయస్వామి తనను ఆదుకున్నారని చెబుతుంటారు. తనకు ఏ కష్టం వచ్చినా ఆంజనేయుడికి చెప్పుకుంటానని చిరు చాలా సందర్భాల్లో చెప్పారు.

# దిశా పటానీ అందాలకు సోషల్ మీడియాలో క్రేజ్.. ఫ్యాన్స్ ఫిదా

వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది.

బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ తన గ్లామరస్ లుక్స్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తెలుగులో 'లోఫర్' సినిమాతో ఎంట్రీ ఇచ్చి, రీసెంట్‌గా 'కల్కి 2898ాఖ'లో ప్రభాస్ సరసన మెరిసిన ఈ భామ, అటు సినిమాలతోనూ ఇటు హాట్ ఫోటోషూట్‌లతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా దిశా పోస్ట్ చేసిన మైండ్ బ్లాక్ అయ్యే పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ఆమె అందచందాలకు నెటిజన్లు ఫిదా అవుతూ లైకులు, కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం .. పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ ాూఎజవతీఅంవవవత్ టాలీవుడ్ ఎంట్రీ నుండి పాన్ ఇండియా స్టార్ వరకు : వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన క్యూట్ అండ్ హాట్ లుక్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇక పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ సరసన 'కల్కి 2898ాఖ'లో నటించి మరోసారి టాలీవుడ్ వెండితెరపై మెరిసింది.ఇక సూర్య కంగువ మూవీ లో నటించి మెప్పించింది.ఇక గ్లోబల్ లెవల్ ప్రాజెక్టుల్లో భాగమవుతూ తన క్రేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తోంది. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? సోషల్ మీడియాలో గ్లామర్ విందు: దిశా పటానీకి సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఎప్పటికప్పుడు తన ఫిట్‌నెస్ వీడియోలను, గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోల్లో మెరిసే డ్రెస్ వేసుకుని, తన ఎద అందాలతో కుర్రాళ్లకు మెంటలెక్కించేలా స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన వారెవరైనా దిశా అందానికి దాసోహం అనాల్సిందే. నెట్టింట మంటలు పుట్టించడంలో ఈమె రూటే సెపరేట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్.. స్పెషల్ షోలతో బిజీ: కేవలం సినిమాలే కాకుండా, దిశా పటానీ టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ కోట్లు గడిస్తోంది. ఫిట్‌నెస్ ఫ్రీక్ కావడంతో స్పోర్ట్స్ వేర్ మరియు ఫ్యాషన్ బ్రాండ్ల ప్రకటనల్లో ఈమెకు డిమాండ్ ఎక్కువగా ఉంది. అలాగే పలు స్పెషల్ షోలు, ఈవెంట్లలో తన డాన్స్ పర్ఫార్మెన్స్‌తో స్టేజ్‌పై నిప్పులు చెరుగుతుంది. ఇక బాలీవుడ్ టాప్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ షోతో తన పాపులారిటీ తగ్గకుండా జాగ్రత్త పడుతోంది. నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి మొత్తానికి దిశా పటానీ అటు వెండితెరపై, ఇటు సోషల్ మీడియాలోనూ తన హవా కొనసాగిస్తోంది. నటనతో పాటు తన పర్ఫెక్ట్ ఫిజిక్‌తో యూత్ ఐకాన్‌గా మారింది. ప్రస్తుతం చేతిలో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్న ఈ భామ, రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఇక ఏదేమైనా దిశా పటానీ అప్‌డేట్ వచ్చిందంటే చాలు, నెటిజన్లు ఆ ఫోటోలపై ఒక లుక్కేయకుండా ఉండలేరు. ఈ బాలీవుడ్ భామ అందాలకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు!

# ఫ్లాప్స్ తర్వాత వరుణ్ తేజ్ బిగ్ రిస్క్! చెల్లితో కలిసి కొత్త గేమ్ ప్లాన్



మెగా ఫ్యామిలీ నుంచి మరో ఆసక్తికరమైన కాంబినేషన్ రాబోతుంది. అయితే ఈ సారి కాంబినేషన్ హీరో- నిర్మాతగా అది కూడా చెల్లీ అన్న కలిసి. మెగా డాటర్ నిహారిక కొణిదెల- వరుణ్ తేజ్ ప్రాజెక్ట్ ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. అన్నా చెల్లెళ్లుగా వ్యక్తిగతంగా ఉన్న బంధం ఇప్పుడు ప్రొఫెషనల్‌గా కూడా రూపుదిద్దుకోవడం ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మెగా ఫ్యాన్స్‌కు ఇది కేవలం మరో సినిమా కాదు, ఒక ఫ్యామిలీ కలయికగా భావించే అవకాశముంది. అందుకే ఈ సినిమాపై అంచనాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వాలీబాల్ నేపథ్యంలో. ఈ సినిమాను వాలీబాల్ నేపథ్యంతో తెరకెక్కించనున్నట్టు సమాచారం. టాలీవుడ్‌లో స్పోర్ట్స్ డ్రామాలు అరుదుగా వస్తుంటాయి. వచ్చినప్పుడు కూడా అవి కంటెంట్ బలంపై ఆధారపడి నిలబడాలి. ఈ నేపథ్యంలో వాలీబాల్ లాంటి టీమ్ గేమ్‌ను కథకు కేంద్రంగా ఎంచుకోవడం ఆసక్తికరం. స్పోర్ట్స్ డ్రామాల్లో సాధారణంగా కనిపించే ఎమోషన్, టీమ్ స్పిరిట్ లాంటి అంశాలను కొత్తగా ప్రెజెంట్ చేయగలిగితే, ఈ సినిమా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంది. యదు వంశీ దర్శకత్వంలో. ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తున్న యదు వంశీ ఇప్పటికే నిహారిక బ్యానర్ లోనే కమిటీ కుర్రోళ్ళుతో తన స్టోరీటెల్లింగ్ శైలిని నిరూపించుకున్నాడు. ఆ సినిమాలో యూత్ ఎమోషన్స్ ను సహజంగా చూపించిన విధానం మంచి స్పందన తెచ్చుకుంది. అదే టీమ్ ఇప్పుడు మరోసారి కలిసి పనిచేయడం ఈ ప్రాజెక్ట్‌కు అదనపు బలాన్ని చేకూస్తుంది. ఒకసారి సక్సెస్ అయిన కాంబినేషన్ మళ్లీ రావడం వల్ల, కథనం మరియు ట్రీట్‌మెంట్ విషయంలో ఒక స్థిరత్వం ఉండే అవకాశముంది. ప్రయోగాలు చేస్తున్న వరుణ్ మరోవైపు, వరుణ్ తేజ్ తన కెరీర్‌లో విభిన్న జానర్లను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. కమర్షియల్, యాక్షన్, ప్రయోగాత్మక సినిమాల మధ్య కెరీర్ ను బ్యాలెన్స్ చేస్తూ తనకు ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలోని ఈ స్పోర్ట్స్ డ్రామా అతని కెరీర్‌లో మరో కొత్త దిశగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్, క్యారెక్టర్ డైనమిక్స్ లాంటి అంశాలు అతనికి నటుడిగా మరింత స్కోప్ ఇవ్వవచ్చు. గత కొన్ని సినిమాలుగా వరుణ్ వరుస ఫ్లాపులను ఎదుర్కొంటున్నాడు. ఈ మొత్తం ప్రాజెక్ట్‌కు కేంద్రంగా నిలుస్తోంది పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్. నిహారిక ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ బ్యానర్, కేవలం కమర్షియల్ ఫార్ములాలకే పరిమితం కాకుండా కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా అడుగులేస్తోంది. కమిటీ కుర్రోళ్ళు సక్సెస్ తో ఇప్పటికే ఒక బలమైన ప్రారంభాన్ని అందుకున్న ఈ సంస్థ, ఇప్పుడు వరుసగా కొత్త కాన్సెప్ట్‌లను ఎంపిక చేసుకుంటూ బ్రాండ్‌గా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. మొత్తంగా చూస్తే, మెగా ఫ్యామిలీ కాంబినేషన్, స్పోర్ట్స్ డ్రామా కాన్సెప్ట్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రిపీట్, వరుణ్ తేజ్ కెరీర్‌లో కొత్త ప్రయోగం, అలాగే కంటెంట్ ఓరియెంటెడ్ ఇవన్నీ కలిపి ఈ ప్రాజెక్ట్‌ను రాబోయే రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రానున్న నేపథ్యంలో, అంచనాలు మరింత పెరగడం ఖాయం.